
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 6
సంపుటి : 4, సంచిక : 15 | డిసెంబర్ 17, 2025 | వెల : రూ.3-00



బాండీ బీచ్ ఉగ్రదాడికి హైదరాబాద్‌తో లింకులు 4లో..

# ప్రైవేట్ ఆస్పత్రుల కాసుల వేట..!

- చిన్న రోగానికి 'పెద్ద' బిల్లులు!
- దగ్గు, జలుబుకు సైతం అడ్మిట్ అవ్వాల్సిందే
- ప్రాణాలకు ప్రమాదం అంటూ ఎమోషనల్ బ్లాక్ మెయిల్
- చికిత్స పేరుతో లేనిపోని టెస్టులు..
- టెస్టులు, మందులు, గది ఛార్జీలు.. అన్నింట్లోనూ కమిషన్లే
- ఫార్మసీల్లోనూ దోపిడీ.. వాడని మందుల బిల్లులు కూడా రోగుల ఖాతాలోకే..
- బిల్లుల పేరుతో లక్షలు లాగేస్తున్న వైనం
- మధ్యతరగతి కుటుంబాలకు శాపం
- చికిత్స కోసం వెళ్లి.. అప్పుల ఊబిలో చిక్కుకుంటున్న రోగులు
- రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇదే తంతు
- మానవత్వం మరిచి.. వ్యాపారంగా వైద్యం

**వేద న్యూస్, ప్రత్యేక ప్రతినిధి :**

డాక్టర్లను దేవుళ్లుగగా, ఆస్పత్రలను ప్రాణాలను కాపాడే దేవాలయాలుగా భావిస్తారు.. కానీ కొన్ని ప్రైవేట్ ఆస్పత్రు లు మాత్రం మానవత్వం మరిచి ట్రీట్మెం ట్ పేరుతో పిశాచాల్లా ప్రవర్తిస్తున్నాయి. సామాన్య ప్రజలు సైతం చిన్న రోగానికే లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకు ంటున్నారు.. కాదు కాదు.. అలా చేయించుకునేలా చేస్తున్నాయి కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు. స్వల్ప జ్వరం.. చిన్న దగ్గు.. రెండు రోజుల్లో తగ్గిపోతుంద నుకున్న ఆరోగ్య సమస్య. కానీ ప్రైవేట్ ఆస్పత్రి గడప తొక్కగానే పరిస్థితి మారిపోతోంది. 'సాధారణ సమస్యే..' అన్న మాటలతో మొదలయ్యే చికిత్స, చివరకు కుటుంబానికే ఆర్థిక శోకాన్ని మిగులుస్తోంది. వైద్య సేవల కోసం వెళ్లిన రోగి, డిశ్చార్జ్ సమయంలో తన జేబు మాత్రమే కాదు.. భవిష్యత్తు కూడా ఖాళీ అయిన భావనతో బయటకు వస్తున్నాడు.

**– దగ్గు, జలుబుకే అడ్మిట్..**

**ఒకప్పుడు ఓపీడీ ట్రీట్మెంట్‌తో సరిపోయే** వ్యాధులకు నేడు అడ్మిషన్ తప్పనిసరి అన్న పరిస్థితి నెలకొంది. "ఒక్కరోజు అబ్జర్వేషన్" అంటూ చేర్చిన రోగిని, అవసరం లేకున్నా నాలుగు నుంచి ఐదు రోజుల వరకు బెడ్‌పై



ఉంచుతున్నారు. ఈలోగా ప్రతిరోజూ పెరుగుతున్న ఛార్జీలు, గది ఖర్చులు, సేవల పేరుతో వేసే బిల్లులు రోగి కుటుంబాన్ని కుంగదీస్తున్నాయి. ఆరోగ్యం కంటే బెడ్ ఆక్యుపెన్సీనే ప్రధానంగా చూస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**– లేనిపోని టెస్టులు..**
**డబ్బుల కోసం పరీక్షలు..**

రోగం ఏదైనా సరే.. టెస్టుల జాబితా మాత్రం ఒకటే. అవసరమా? లేదో? అన్న ప్రశ్నకు సమాధానం ఉండదు. రక్తపరీక్షలు,

మిగతా 3వ పేజీలో..

ఉపాధి హామీ పథకంపై గాంధీ పేరుపై

# బీజేపీ కుట్ర

- కాంగ్రెస్ తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక పథకం జాతీయ ఉపాధి హామీ
- గ్రామీణ ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత మనదే
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- నేడు జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ ఆందోళనలు

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



వీన్నో ఉద్యజుూలు, దీఖూటాల ఫలితంగా కాంవ్రగెఋ వ్రఖీుత్వం =ఋకొచ్చ్రా చీత్యంత వ్రపతిజ్టాత్మక్నూ పథకం జా=జీ ఉదీాదీ పమీ చీని టీపీణీణీ చీద్యీక్షుడు ఋహేఋ కుఋూూ్ గడ్ చీన్నారు. పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు భరోసాగా నిలిచిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని

మిగతా 3వ పేజీలో..

సులభ రుణాల పేరిట

# ఆన్‌లైన్ మోసాలు

- అనుమానాస్పద యాప్‌లకు దూరంగా ఉండాలి
- వ్యక్తిగత డాటా దుర్వినియోగం, బెదిరింపులు
- అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసుల హెచ్చరిక

4లో..




రూ.30 వేల కోట్లతో

# సమగ్ర విద్యా అభివృద్ధి లక్ష్యం

- కేంద్ర ప్రభుత్వ సహకారం కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై కేంద్రానికి వివరణ
- ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు కోరిన రాష్ట్ర ప్రభుత్వం

4లో..

సింగరేణి సీఎండీగా

# కృష్ణ భాస్కర్

4లో..




కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు

# అధికార మదం తలకెక్కింది

- ప్రజాప్రతినిధులనే బెదిరించే స్థాయిలో వారి ప్రవర్తన
- ఇందిరమ్మ ఇండ్లు, పంచాయతీ నిధులు ఎవరి సొత్తూ కాదు
- సర్పంచుల హక్కులు రాజ్యాంగబద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్ వైఫల్యాలపై తెలంగాణ భవన్ వేదికగా విమర్శలు




**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలను, ప్రజాప్రతినిధులను బెదిరించే స్థాయికి కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తన

మిగతా 4వ పేజీలో..

# జనం దవాఖాన "ఎంజీఎం"

- ఉత్తర తెలంగాణ ప్రజానీకానికి ఆరోగ్య వరప్రదాయిని
- పెద్దాస్పత్రి పరిస్థితులను చక్కదిద్దాల్సిన బాధ్యత అందరిది..
- నిధుల కేటాయింపులో పాలకులు తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- మౌలిక వసతుల కల్పనపై అధికారులు, సిబ్బంది బాధ్యత వహించాలి
- అందరూ కలిసి.. అడుగులు వేస్తేనే.. గాంధీ పేరున్న ఆస్పత్రికి సార్థకత

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పెద్దాస్పత్రులలో ప్రధానమైనది ఎంజీఎం ఆస్పత్రి. ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎంజీఎం ఆరోగ్యవ రప్రదాయిని మాత్రమే కాదు.. మాతృమూర్తిగా సేవలందించే పెద్ద మనసున్న హాస్పిటల్. ముఖ్యం గా నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో మహాత్మాగాంధీ మెమొరియల్ హాస్పిటల్ వరంగల్ (ఎంజీఎం) ఆస్పత్రి కీలక పాత్ర పోషిస్తున్నది. కానీ, వెయ్యి పడకల సామర్థ్యం ఉన్న ఈ హాస్పిటల్ అనేక సమస్యలను ఎదుర్కొం టున్నది. నిధుల కొరతతో దిక్కులేనిదవుతోంది. ఎంజీఎంను అభివృద్ధి పరుస్తానన్న ప్రభుత్వ మాటలు నీటి మూటలుగానే మిగులుతున్నాయి.

**– అందరిపైన బాధ్యత..**

ఎంజీఎంలో ప్రస్తుతం నెలకొన్ని సమస్యలకు బాధ్యులు కేవలం ప్రభుత్వం మాత్రమే అని పేర్కొనడం ఆరోపణలుగానే ఉంటాయని చెప్పొచ్చు. ప్రభుత్వం తన వంతుగా నిధులు కేటాయించినా ఆచరణలో క్షేత్రస్థాయిలో పను లు, ఆచరణలో వైద్య సేవలు అందాలంటే.. అందరూ కలిసిమెలిసి ముందుకు నడవాల్సిందే. చేతిలో చేతిని జత చేర్చి వైద్యులు, ఎంజీఎం అధికారులు, సిబ్బంది.. పూర్తిస్థాయిలో సంపూర్ణ విశ్వాసంతో ముందుకు సాగితేనే.. జనం ఆరోగ్య సమస్యలన్నింటికీ పరిష్కా రం లభించే అవకాశముంటుంది. ప్రతీ ఒక్కరూ తమ వరకు సమస్య రాగానే, సాకులతో తప్పించుకునే ప్రయత్నం చేస్తే.. మళ్లీ కథ మొదటికి వస్తుందని ప్రజలు అభిప్రా యపడు తున్నారు. ఎన్నో క్రిటికల్ కేసులకూ చక్కటి వైద్య సేవలు అందిం చిన ప్రతిభావంతులైన వైద్యులున్న ఎంజీఎం ఆస్పత్రి




కీర్తిప్రతిష్ట లను మరింత ఇనుమడింపజేసే విధంగా ప్రతీ ఒక్కరి వ్యవహార సరళి ఉండాలని కోరుతున్నారు. ప్రజలు సైతం ఆస్పత్రి పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రినే కదా అని.. నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించకూడదని చెబుతున్నారు. "రెండు చేతులు కలిస్తే.. చప్పట్లు" వచ్చిన ట్టుగా.. అందరూ కలిసికట్టుగా వైద్యులు, సిబ్బంది, ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏకతాటిపైకి వచ్చి వైద్యసేవలు మెరుగుపరిచేలా నిర్ణయం తీసుకుని ముందుకు సాగితే బాగుంటుందని నగరవాసులు సూచిస్తున్నారు. ఎంజీఎం వరంగల్ ఆస్పత్రిలో వైద్యసేవలు మెరుగుపరిచేలా జిల్లాస్థాయి అధికారుల కార్యాచరణ ఉండాలని చెబుతున్నారు. నామమాత్రంగా ఏదైనా ఘటనలు జరిగినపుడు మాత్రమే..పరిశీలన, నివేదిక, చర్యలు.. అంటూ హడావిడి చేయడం కాకుండా.. సమస్యల మూలాల్లోకి వెళ్లితేనే పరిష్కారం లభిస్తుందని పలువురు సూచిస్తున్నారు. ఆ దిశగా అడుగులు బలంగా, చిత్తశు ద్ధితో పడాలని కోరుకుంటున్నారు.

# మూడో విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

- 7 మండలాలను 40 రూట్లుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంల ఏర్పాటు
- ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు
- మెదక్ ఎస్పీ డీవీ శ్రీనివాస రావు



**వేద న్యూస్, మెదక్:**

మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా వ్యాప్తంగా 750 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించినట్లు పేర్కొన్నారు. మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలని ఎస్పీ సూచించారు. శివంపేట్ మండలంలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.కే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఎస్పీ భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 మండలాలను మొత్తం 40 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించేందుకు రూట్ మొబైల్ పార్టీలు, ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్, డీఎస్పీల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రూట్లు, వాటి పరిధిలో ఉన్న గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, అక్కడ నియమించిన పోలీసు అధికారుల వివరాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు నుంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఓటర్లు సెల్‌ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంక్ బాటిల్స్, ఇతర హానికర వస్తువులు తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

# 'స్థానిక' బరిలో తల్లికొడుకు

- వేర్వేరు వార్డు మెంబర్ల స్థానాల్లో పోటీ
- ఆసక్తికరంగా రాజకీయ మలుపులు
- గెలుపు పై ఎవరి ధీమా వారిదే
- ఇద్దరూ ఒకే పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా.. ఒకే గుర్తుపై..!
- గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటేయాలని ప్రజలకు పిలుపు

**వేద న్యూస్, ఇల్లందకుంట:**





కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల పరిధిలోని శ్రీరాములపల్లి కి చెందిన తల్లి కొడుకులు స్థానిక పంచాయతి ఎన్నికల బరిలో నిలిచి రాజకీయాన్ని ఆసక్తికరంగా మలిచారు. గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గై కోటి రాజు, 7వ వార్డు అభ్యర్థిగా గురిజాల రాధ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులుగా ఉన్న ఇరువురు తమను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. గ్యాస్ స్టవ్ గుర్తుపై ఓటు వేసి తమను వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని అభ్యర్థిస్తున్నారు. తాము ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తామని తల్లి కొడుకు రాధరాజులు పేర్కొంటున్నారు. తల్లి తనయుడు ఇద్దరూ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# తడి, పొడి చెత్తపై ఇంటింటికీ అవగాహన

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే దిశగా మున్సిపాలిటీ అధికారులు వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో మహిళా రిసోర్స్ పర్సన్స్ సైతం ఉదయం వేళల్లోనే డ్యూటీలోకి వచ్చి, పట్టణ పారిశుధ్య పర్యవేక్షణలో చురుగ్గా పాల్గొంటున్నారు. పట్టణంలోని వివిధ వార్డులలో మహిళా ఆర్పీలు, చెత్త బండితో పాటు తిరుగుతూ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా వేయడంపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం అనేక మంది వార్డులలోని మహిళలు తడి చెత్త, పొడి చెత్తను ఒకే బుట్టలో కలిపి చెత్త బండిలో వేస్తున్నారు. దీనివల్ల వ్యర్థాల వేర్పాటు ప్రక్రియకు ఆటంకం కలుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మహిళా ఆర్పీలు ప్రతి ఇంటి వద్ద ఆగి, తడి చెత్తను (ఆహార వ్యర్థాలు, కూరగాయల తొక్కలు, ఆకులు మొదలైనవి) పొడి చెత్తను (ప్లాస్టిక్, కాగితం, గాజు మొదలైనవి) విధిగా వేర్వేరు బుట్టల్లో సేకరించి, చెత్త బండికి అందించాలని ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కృషి ద్వారా సిరిసిల్ల మున్సిపాలిటీని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణ పరిశుభ్రత విషయంలో ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# మానవత్వం చాటుకున్న మెదక్ ఎస్పీ

- నర్సాపూర్ పట్టణంలో రోడ్డు ప్రమాదం
- గాయపడిన వ్యక్తిని దగ్గరుండి ఆస్పత్రికి తరలించిన ఎస్పీ

**వేద న్యూస్, నర్సాపూర్:**




మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని రెడ్ ఫోర్ట్ రెస్టారెంట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తీవ్ర గాయాలై రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో శివంపేట్ నుంచి మెదక్ వైపు ప్రయాణిస్తున్న మెదక్ ఎస్పీ డీవీ శ్రీనివాస రావు వెంటనే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించి ఎస్పీ ఆర్ఐ శైలేందర్ కు గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వ్యక్తిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో ఘటన స్థలంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా కొందరు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ఘటన సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నప్పటికీ గాయపడిన వ్యక్తికి సహాయం చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**వేద న్యూస్, శాయంపేట:**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పోలింగ్ ప్రక్రియను ప్రత్యేకంగా పర్యవేక్షించి వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. శాయంపేట మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా శాయంపేట గ్రామంలో మంగళవారం పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో భద్రత ఏర్పాట్లు, పోలీస్ సిబ్బంది విధులు ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై ఎస్పీ అధికారులతో సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలో గురి కాకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి పిలుపునిచ్చారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి ముగిసే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని భద్రతా చర్యలు కొనసాగుతాయని శాంతియుత ఎన్నికల నిర్వహణ పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపిడిఓ ఫణిచంద్ర, సీఐ రంజిత్ రావు, ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ పోలీసులు సిబంది పాల్గొన్నారు.

# పంచాయతీల నిధులు, మహిళా సాధికారతపై లోక్‌సభలో కావ్య గళం



**వేద న్యూస్, న్యూఢిల్లీ ప్రతినిధి:**

- గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపుపై స్పష్టత కోరిన ఎంపీ
- మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ, డిజిటల్ పాలనపై ప్రశ్నలు
- సకాలంలో నిధుల విడుదలతోనే గ్రామీణ ప్రజాస్వామ్యం బలోపేతం

వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు, మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ, డిజిటల్ పాలన అమలు, గ్రామీణ మౌలిక సదుపాయాల పురోగతిపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిని ప్రశ్నించారు. 15వ ఆర్థిక సంఘం కింద గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు ఎంత మేరకు నిధులు విడుదలయ్యాయో, వాటి వినియోగ ధృవీకరణ పత్రాల సమర్పణ స్థితిగతులు ఏమిటో వివరాలు ఇవ్వాలని ఆమె కోరారు. అలాగే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద మహిళా సర్పంచులు, మహిళా ప్రజాప్రతినిధులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల వివరాలు, శిక్షణ పొందిన మహిళల సంఖ్యను వెల్లడించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో పారదర్శక పాలన కోసం ఈ-గ్రామ్ స్వరాజ్ వంటి డిజిటల్ పాలనా సాధనాల అమలు స్థితి ఏమిటి, వరంగల్ జిల్లాలో ఎన్ని పంచాయతీలు ఈ పోర్టల్‌ను వినియోగిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలని ఆమె అడిగారు. అలాగే గ్రామీణ రహదారులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పూర్తయిన పనులు, ప్రగతిలో ఉన్న ప్రాజెక్టుల వివరాలు తెలియజేయాలని కేంద్రాన్ని కోరారు. దీనికి సమాధానంగా కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 2020-21 నుంచి 2023-24 వరకు తెలంగాణ రాష్ట్రానికి మొత్తం రూ. 6,021.18 కోట్లను అన్‌టైడ్, టైడ్ నిధులుగా విడుదల చేసినట్లు తెలిపారు. 2024-25, 2025-26 సంవత్సరాలకు సంబంధించిన నిధులు ఇంకా విడుదల కాలేదని, రాష్ట్రంలో ఎన్నికైన గ్రామీణ స్థానిక సంస్థలు లేకపోవడం, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల అమలులో లోపాలే ఇందుకు కారణమని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా డా. కడియం కావ్య మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు, అధికారాలు అందినప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత, మహిళా నాయకత్వానికి బలమిచ్చే శిక్షణ, డిజిటల్ పాలనకు ప్రాధాన్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలని, వరంగల్ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని ఎంపీ స్పష్టం చేశారు.

# శ్మశానవాటిక కబ్జాకు యత్నం

- స్థలం తనదంటూ ట్రాక్టర్ తో దున్నించిన వ్యక్తి
- అడ్డుకుని గ్రామస్తుల ఆందోళన
- వందేళ్లకుపైగా వినియోగిస్తామంటున్న గ్రామ పెద్దలు
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఘటన



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని భూపతి నగర్‌లో వందలాది సంవత్సరాలుగా గ్రామ ప్రజల అంత్యక్రియలకు వినియోగిస్తున్న శ్మశానవాటిక భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భామని కుంటకు ఎదురుగా ఉన్న ఈ స్థలాన్ని, తమ తాతలు, తండ్రుల కాలం నుంచి అంటే సుమారు 100-150 సంవత్సరాలుగా వినియోగిస్తున్నామని గ్రామపెద్దలు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా బొడ్ల వెంకటేష్ అనే వ్యక్తి ఈ శ్మశానవాటిక భూమి తనదంటూ దౌర్జన్యానికి దిగుతున్నాడని, తమ అంత్యక్రియల హక్కుకు భంగం కలిగిస్తున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు. మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మరణించగా శవ కార్యక్రమాలు అడ్డుకొని బొడ్ల వెంకటేష్ దౌర్జన్యంగా శ్మశానవాటికలోకి ప్రవేశించి, ట్రాక్టర్‌తో ఆ ప్రాంతాన్ని దున్నించడం కలకలం రేపింది. ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ భూవివాదంపై గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అప్పటి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు స్థలాన్ని సర్వే చేసి, అది శ్మశానవాటిక కోసమే ఉద్దేశించిన భూమి అని నిర్ధారించి, వాడుకోమని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు సర్వే చేసి స్పష్టత ఇచ్చినా కూడా బొడ్ల వెంకటేష్ తన అఘాయిత్యాలను కొనసాగిస్తున్నాడని వారు మండిపడుతున్నారు. వందలాది సంవత్సరాల నుండి అంత్యక్రియలు జరుపుతున్న ఈ పవిత్రమైన శ్మశాన వాటిక భూమిని కూడా కబ్జా చేయాలని చూస్తున్న బొడ్ల వెంకటేష్‌పై అధి కారులు, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. శ్మశానవాటిక భూమికి చట్టబద్ధమైన రక్షణ కల్పించి, తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నూతన సర్పంచ్ లకు సన్మానం



**వేద న్యూస్, చొప్పదండి రామడుగు:**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కురుమ సామాజిక వర్గం నుంచి సర్పంచ్లుగా విజయం సాధించిన వారిని మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి ఐలయ్య మాట్లాడుతూ.. మండలంలో ఇరవై మూడు గ్రామాలు ఉండగా ఏడు గ్రామాల్లో కురుమలు పోటీలో నిలువగా అరు గ్రామాల్లో విజయం సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. కురుమలు రాజకీయంగా ఎదుగుతున్నారు అనటానికి ఇది నిదర్శనం అన్నారు. అదే విధంగా ఇదే సామాజిక వర్గానికి చెందిన వెలిశాల, పందికుంట పల్లి, కొక్కెర కుంట గ్రామాల్లో ఉప సర్పంచ్ పదవులు చేపట్టిన వారిని ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి



- మూడో ఫేజ్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట:**

గ్రామ పంచాయతీ మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణ లో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో నేడు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత, ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య, నటరాజ్, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

- కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్


**వేద న్యూస్, హనుమకొండ :**



గడిచిన 10 ఏళ్లలోకంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రతి కాలనీ అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి 54 వ డివిజన్ శ్రీనగర్ కాలనీ వద్ద రూ.2 కోట్లతో మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటుకు, 9వ డివిజన్ కాకతీయ కాలనీలో రూ.47 లక్షలతో సైడ్ డ్రైన్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా 54 వ డివిజన్ ప్రత్యేకంగా దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన ప్రకారం ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు అమలు జరుగుతున్నాయని అన్నారు.మంచి నీటి సరఫరా కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులను ప్రారంభించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ప్రధాన రోడ్డులు,అంతర్గత రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.10 ఏళ్లుగా జరుగని పనులు గడిచిన రెండేళ్లుగా చేస్తున్నామని ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తే రానున్న రోజులో నూరుశాతం పనులు పూర్తి చేస్తామని తెలిపారు.నగరంలో ప్రధానంగా పార్క్ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు.గడిచిన రెండేళ్ళుగా నగరంలో చాలా వరకు కబ్జాలు తగ్గాయని,ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు గుంటి రజిత శ్రీనివాస్,చీకటి శారద ఆనంద్, డివిజన్ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ,ఎండీ జాఫర్ మరియు ఆయా డివిజన్ కాలనీల ప్రజలు,కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

- రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై విస్తృత చర్చ
- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సమర్పణ
- గ్లోబల్ సమ్మిట్ విశేషాలపై వివరణ
- ప్రజా ప్రభుత్వ పనితీరుపై సోనియా అభినందనలు



**వేద న్యూస్, న్యూఢిల్లీ ప్రతినిధి:**

సీఎం రేవంత్ రెడ్డి న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ఆమెకు అందజేశారు. రాష్ట్రాన్ని దీర్ఘకాలిక అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా రూపొందించిన ప్రణాళికలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' విశేషాలను ముఖ్యమంత్రి సోనియా గాంధీకి వివరించారు. సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక విస్తరణ, ఉపాధి సృష్టి అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ఆర్థిక వృద్ధికి కీలక మైలురాయిగా నిలిచిందని వివరించారు. అలాగే గత రెండేళ్లుగా ప్రజా పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రభుత్వం పెట్టిన దృష్టిని ఆమెకు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వ విధానాలు గ్రామీణ – పట్టణ సమతుల్య అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి దూరదృష్టిని సోనియా గాంధీ అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకంపై గాంధీ పేరుపై బీజేపీ కుట్ర

ఆయన ఆరోపించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఏఐసీసీ పిలుపు మేరకు నేడు అన్ని జిల్లా కేంద్రాల్లో డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటాలను పట్టుకొని నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పథకం ప్రాధాన్యతను, దాని వెనుక ఉన్న కాంగ్రెస్ ఆలోచనలను గ్రామీణ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం తప్పించుకునేందుకు, రాష్ట్రాలపై భారం మోపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే చర్యగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రేపు 17న జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద, గాంధీ చిత్రపటాలను పట్టుకొని శాంతియుత నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని టీపీసీసీ సూచించింది. ఈ కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వ విధానాలను గ్రామీణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంగా చూడాలన్నారు. అదేవిధంగా జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 28న గ్రామాలు, మండలాల స్థాయిలో కూడా గాంధీ చిత్రపటాలతో కార్యక్రమాలు చేపట్టాలని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి, పనికి ఇచ్చే గౌరవాన్ని ప్రజల్లో బలంగా ప్రకటించాలని ఆయన సూచించారు. 17వ తేదీతో పాటు 28వ తేదీన జరగనున్న ఈ నిరసన కార్యక్రమాలను భారీ స్థాయిలో విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పకుండా పాల్గొనాలని టీపీసీసీ అధ్యక్షుడు పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే చర్యగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రేపు 17న జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద, గాంధీ చిత్రపటాలను పట్టుకొని శాంతియుత నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని టీపీసీసీ సూచించింది. ఈ కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఉపాధి హామీ పథకం విలువను వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు ఆదేశించారు. ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంగా చూడాలన్నారు. అదేవిధంగా జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 28న గ్రామాలు, మండలాల స్థాయిలో కూడా గాంధీ చిత్రపటాలతో కార్యక్రమాలు చేపట్టాలని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి, పనికి ఇచ్చే గౌరవాన్ని ప్రజల్లో బలంగా ప్రకటించాలని ఆయన సూచించారు. 17వ తేదీతో పాటు 28వ తేదీన జరగనున్న ఈ నిరసన కార్యక్రమాలను భారీ స్థాయిలో విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పకుండా పాల్గొనాలని టీపీసీసీ అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగ ళవారం వరంగల్ తూర్పు నియోజ కవర్గంలోని 27, 32, 35, 37, 38, 41వ డివిజన్లలో మంత్రి కొండా సురేఖ విస్తృతంగా పర్యటిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రకటించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించి, కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ . గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను నేరుగా పరిశీలించి, పనులు వేగంగా మరియు నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి , కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కూడా ఛైర్మెన్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని అభివృద్ధి పనుల అమలుపై సమీక్ష చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# మా మద్దతు శాంత రవికే

- శాయంపేట బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కుసుమ రమాదేవి

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట సర్పంచ్ బరిలో నిలి చిన ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుమ రమాదేవి శరత్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బాసని శాంతకు తన పూర్తి మద్దతు ప్రకటి స్తున్నట్లు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలి చిన వలపదాసు రమ చంద్రమౌళి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థులు బాసని శాంత కు మద్దతు తెలపడంతో శాంత విజయం దిశగా పరుగులు తీస్తుందని తెలిపారు. అనంతరం కుసుమ రమా శరత్ మాట్లాడుతూ పద్మశాలి సంఘ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకుల సూచనల మేరకు బాసని శాంత గెలుపు కొరకు పూర్తి మద్దతు తెలియజేస్తూ తమ సహాయ సహకారాలు గెలుపు కొరకు అందజేస్తామని తెలిపారు. బాసని శాంత గెలుపునకు తను పోటీ నుండి తప్పుకుంటున్నట్లు తెలిపారు. బాసని శాంత బ్యాట్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కుసుమా రమాదేవి శరత్, వలపదాసు రమా చంద్రమౌళి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి బాసని శాంతా రవి, పద్మశాలి నాయకులు దిడ్డి రమేష్, మాజీ కార్పొరేటర్ బాసని శ్రీనివాస్, భాషని ప్రకాష్, వంగరి సాంబయ్య, మామిడి మారుతి, రంగు మహేందర్, చిందం రవి, గొట్టిముక్కల రమేష్, బూర లక్ష్మీనారాయణ, భాసని రాజు, దిడ్డి ప్రభాకర్, బాసని వెంకటపతి, వడ్డేపల్లి శ్రీనివాస్, మనం దేవరాజు, పద్మశాలి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆస్పత్రుల కాసుల వేట..!

స్కానింగ్‌లు, సీటీ, ఎంఆర్ఐలు.. ఒక్కటే పరీక్షను మళ్లీ మళ్లీ చేయించడమే కాకుండా, ఫలితం ఏంటో కూడా రోగికి సరిగా వివరించరు. ఈ పరీక్షల వెనుక భారీగా కమిషన్ల వ్యవస్థ నడుస్తోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని ల్యాబ్‌ల్లో టెస్టుల ఖర్చులోనే 50 శాతం వరకు వాటాలు పంచుకుంటున్నారన్న వాదనలు వైద్య రంగాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.

**– మందుల పేరుతో మరో దోపిడీ**

ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న ఫార్మసీకి రోగి బలవంతపు కస్టమర్ అవుతున్నాడు. బయట మందులు తెచ్చుకుంటే ఇబ్బందులు.. అదే మందులు ఆస్పత్రి ఫార్మసీలో అయితే అధిక ధరలు. ట్రీట్మెంట్ పేరుతో అవసరం లేని మందులను అడ్డగోలుగా రాయడం, వాటిలో కొన్ని వాడకుండానే మిగిలిపోవడం, తిరిగి అవే మందులు ఫార్మసీకి చేరడం.. కానీ వాటి బిల్లులు మాత్రం రోగి ఖాతాలో చేరడం నేటి కార్పొరేట్ వైద్య వ్యవస్థలో దాగి ఉన్న చేదు నిజం.

**– వైద్యానికి మించిన బిల్లులు..**

డాక్టర్ ఫీజు కంటే బిల్లు ఎక్కువగా ఉండే పరిస్థితి నేడు సాధారణమైంది. గది ఛార్జీలు, నర్సింగ్ ఛార్జీలు, పరికరాల వినియోగం, సేవల పేరుతో ఒక్కొక్కటిగా జతచేస్తూ చివరకు లక్షల బిల్లు చేతికి అందిస్తున్నారు. అప్పటికే రోగి కుటుంబం మానసికంగా, ఆర్థికంగా పూర్తిగా కుంగిపోతుంది. బంగారు ఆభరణాలు తాకట్టు, అప్పులు, కొందరైతే జీవితం పట్ల నమ్మకం కోల్పోయే స్థితికి చేరుకుంటున్నారు.

**– వైద్యాధికారులకే సవాల్‌గా మారిన కార్పొరేట్ ఆస్పత్రులు**

నిబంధనలు ఉన్నాయంటూ చెబుతున్నా, అవి కాగితాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్న బాగోతం తెలిసినా వైద్యాధికారులు మాత్రం తనిఖీలు చేయరు.. చేసినా చాలా అరుదు.. ఏవైనా లోపాలు బయటపడ్డా అవి బయటి ప్రపంచానికి తెలియదు. ఈ పరిస్థితుల్లో కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు అధికార వ్యవస్థకే సవాల్ విసురుతున్నాయన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఏర్పడుతోంది. బాధ్యత వహించాల్సిన వ్యవస్థలు మౌనంగా ఉండటమే ఈ దోపిడీకి బలం చేకూరుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**– రాష్ట్రంలోని చాలా ప్రైవేట్ ఆస్పత్రుల్లో..**

రాష్ట్రంలో ఉన్న చాలా ప్రైవేట్ ఆస్పత్రుల్లో పరిస్థితి దాదాపు ఒకేలా మారిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నగరాలైనా, పట్టణాలైనా, జిల్లా కేంద్రాలైనా తేడా లేకుండా దగ్గు%–%జలుబు వంటి సాధారణ సమస్యలతో వెళ్లిన రోగికీ అడ్మిషన్ తప్పనిసరి అన్న ధోరణి కనిపిస్తోంది. అవసరం లేని రోజులు బెడ్‌పై ఉంచడం, లేనిపోని టెస్టులు రాయించడం, ఆస్పత్రి ఫార్మసీ నుంచే మందులు కొనాల్సిందేనని ఒత్తిడి చేయడం, చివరకు వైద్యానికి మించిన బిల్లులు చేతికి అందించడం నేటి ప్రైవేట్ వైద్య వ్యవస్థలో సాధారణ తంతుగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. ఈ విధానాలు కొన్ని ఆస్పత్రులకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుండటమే ప్రజల్లో తీవ్ర ఆవేదనను, భయాన్ని కలిగిస్తోంది. కుంగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడటం, వైద్య సేవల పట్ల ఉన్న నమ్మకాన్నే దెబ్బతీస్తోందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**– మానవత్వం ఎక్కడ..?**

చికిత్స అంటే సేవ.. వ్యాపారం కాదు అన్న మౌలిక సత్యం మరిచిపోతున్న ఈ రోజుల్లో, రోగి ఒక మనిషిగా కాకుండా ఆదాయ వనరుగా మారుతున్నాడు. ప్రాణాలు కాపాడాల్సిన వైద్యం, జేబులు ఖాళీ చేసే సాధనంగా మారుతోందన్న ఆవేదన ప్రజల్లో పెరుగుతోంది. ఈ కాసుల వేటకు ఎప్పుడు బ్రేక్ పడుతుంది? రోగికి నిజమైన రక్షణ ఎప్పుడు లభిస్తుంది? అన్న ప్రశ్నలు సమాధానం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాయి.

వేద న్యూస్ బుధవారం డిసెంబర్ 17, 2025

# ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాలు




**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

వరంగల్ జిల్లాలో మూడవ విడతలో బుధవారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మూడవ విడత నేడు (బుధవారం) జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు. ఈ మేరకు నర్సంపేట మండలం లక్నేపల్లి ఇటుకాలపల్లి, పోలింగ్ కేంద్రాలు, ఖనాపూర్ మండలం ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు, చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాద్ పోలింగ్ కేంద్రాలు, నెక్కొండ మండలం రెడ్లవాడ, ఆలం ఖానిపేట్ పోలింగ్ కేంద్రాలను ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.

# ఆదర్శ బాలికల హాస్టల్ ను తనిఖీ చేసిన డిఈఓ



**వేద న్యూస్, దామరచర్ల :**

దామరచర్ల మండలంలోని బొత్తల పాలెం ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్ ను జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి మంగళవారం తనిఖీ చేశారు. హాస్టల్ లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.అవసరమైన వసతులు కొత్త ఫ్యాన్లు ఎలక్ట్రిసిటీ సౌకర్యం, నీరు వేడి చేసే హీటర్లను, ప్లేట్లు గ్లాసులు సమకూర్చుటకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. చలికాలం నందు అందించే ఆహార పదార్థాలు వేడివేడిగా ఉండాలని మెనూ ప్రకారం రుచికరంగా అందించాలని ఆదేశించారు. మల్టీ పర్పస్ వర్కర్ల మధ్య పని విభజన చేసి మూత్రశాలలు శుభ్రపరచడం వంటగది పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థుల తరగతులను పరిశీలించి భౌతిక రసాయనక శాస్త్రాలలో విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను అడిగి తెలుసుకుని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రపంచీకరణలో భాగంగా విద్యార్థుల గణిత భౌతిక రసాయనిక శాస్త్రాల నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని ఆదేశించారు. స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల బోధనా ప్రణాళికలను పరిశీలించి ప్రతి విద్యార్థి తరగతి వారి సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా ఖాన్ అకాడమీ ఫిజిక్ వాలా కార్యక్రమాల ద్వారా ఆంగ్లము గణిత భౌతిక రసాయన కృత్యాలు ప్రతిరోజు నిర్వహించే విధముగా పర్యవేక్షణ చేసి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉదయం సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించే విధంగా ఈనెల చివరి నాటికి సిలబస్ పూర్తి చేసి పునరాభ్యాసనం చేయించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధపరచుకోవాలని ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి, విజయదుర్గ లలిత తదితరులు పాల్గొన్నారు.

# బాండీ బీచ్ ఉగ్రదాడికి హైదరాబాద్‌తో లింకులు

- ప్రధాన నిందితుడు భాగ్యనగర వాసేనని డీజీపీ కార్యాలయం వెల్లడి
- 27 ఏళ్ల క్రితం ఆస్ట్రేలియా వెళ్లిన సాజిద్ అక్రమ్ పాత్ర
- అంతర్జాతీయ సంస్థలతో కలిసి లోతైన దర్యాప్తు
- ఇటీవల సిడ్నీలో ఉగ్రదాడిలో 15 మంది మృత్యువాత



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల తీవ్ర కలకలం రేపిన బాండీ బీచ్ ఉగ్రదాడికి హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఈ దాడిలో ప్రధాన నిందితుడిగా గుర్తించిన సాజిద్ అక్రమ్ (50) హైదరాబాద్‌కు చెందిన వ్యక్తేనని తెలంగాణ డీజీపీ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. దాదాపు 27 సంవత్సరాల క్రితం ఉన్నత విద్య కోసం ఆస్ట్రేలియాకు వెళ్లిన సాజిద్ అక్రమ్, అక్కడే తీవ్రవాద భావజాలానికి లోనై ఈ ఘాతుకానికి పాల్పడినట్టు అధికారులు భావిస్తున్నారు. ఇటీవల సిడ్నీలోని ప్రఖ్యాత బాండీ బీచ్‌లో యూదులు హనుక్కా ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ దాడి జరిగింది. సాజిద్ అక్రమ్ తన కుమారుడు నవీద్ అక్రమ్ (24)తో కలిసి విచక్షణారహితంగా కాల్పులకు దిగడంతో 15 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎదురుకాల్పుల్లో సాజిద్ అక్రమ్ హతమవగా, అతని కుమారుడు నవీద్‌ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ దాడి ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ప్రభావంతో జరిగిన ఉగ్రవాద చర్యగా ఆస్ట్రేలియా అధికారులు అనుమాని స్తున్నారు. తెలంగాణ డీజీపీ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం... సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌లో బీకామ్ పూర్తి చేశాడు. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియా వెళ్లిన అతను అక్కడే యూరప్‌కు చెందిన వెనెరా గ్రోసో అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరూ ఆస్ట్రేలియా పౌరసత్వం కలిగి ఉన్నారని అధికారులు తెలిపారు. ఆస్ట్రేలియాలో స్థిరపడినప్పటికీ, సాజిద్ అక్రమ్ ఇప్పటికీ హైదరాబాద్ నుంచి జారీ చేసిన భారత పాస్‌పోర్టునే ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఆస్ట్రేలియాకు వెళ్లిన తర్వాత కుటుంబ, ఆస్తి వ్యవహారాల నిమిత్తం సాజిద్ అక్రమ్ ఆరుసార్లు భారత్‌కు వచ్చినట్టు డీజీపీ కార్యాలయం వెల్లడించింది. అయితే, హైదరాబాద్‌లో అతనిపై ఎలాంటి నేర చరిత్ర లేదని స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులు కూడా అతనికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు లేవని చెబుతున్నారని పేర్కొంది. ఈ ఘటనను ఆస్ట్రేలియా ప్రభుత్వం యూదు వ్యతిరేక ఉగ్రవాద చర్యగా పరిగణిస్తుండగా, అంతర్జాతీయ దర్యాప్తు సంస్థల సహకారంతో ఈ దాడి వెనుక ఉన్న పూర్తి వివరాలను వెలికితీయడానికి విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఒకప్పుడు హైదరాబాద్‌లో చదువుకున్న వ్యక్తి అంతర్జాతీయ ఉగ్రవాదిగా మారడంపై అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు

# సులభ రుణాల పేరిట ఆన్‌లైన్ మోసాలు

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

నకిలీ లోన్ యాప్‌ల ద్వారా ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. తక్కువ సమయంలో సులభంగా రుణాలు ఇస్తామని ఆకర్షిస్తూ, ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి బాధితులను మోసగిస్తున్నారని పోలీసులు తెలిపారు. కేవలం లోన్ అవసరమనే కారణంతో అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ యాప్‌ల ద్వారా మొబైల్‌లోని కాంటాక్ట్స్, ఫోటోలు, ఇతర వ్యక్తిగత డేటాను అనుమతి లేకుండానే సేకరించి, తర్వాత వాటిని ఆధారంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. లోన్ తీసుకున్న మొత్తానికి మించిన వడ్డీలు, అదనపు చార్జీలు విధిస్తూ బాధితులను ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్న ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ఇన్‌స్టంట్ లోన్, సులభ రుణాలు అంటూ సోషల్ మీడియా, మెసేజ్‌ల ద్వారా వచ్చే లింక్‌లను క్లిక్ చేయవద్దని సూచించారు. అధికారికంగా గుర్తింపు పొందిన బ్యాంకులు, ఆర్‌బీఐ అనుమతి ఉన్న సంస్థల యాప్‌లను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. తెలియని యాప్‌లకు ఫోన్‌లో అనుమతులు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా కాంటాక్ట్స్, కెమెరా, స్టోరేజ్ యాక్సెస్ ఇవ్వకూడదని సూచించారు. నకిలీ లోన్ యాప్‌ల వల్ల మోసపోయిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయాలని తెలంగాణ పోలీసులు కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు పిలుపునిచ్చారు

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కింది

చేరిందని ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని, సర్పంచుల నిధులు రాజ్యాంగం కల్పించిన హక్కులని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలపై పంచాయతీలు ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాభివృద్ధి నిధులు ఏ ఎమ్మెల్యే అబ్బ సొత్తు కాదని, ప్రజల సొమ్ముతోనే ఈ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుందని, దీనికి ఎవరు అడ్డుతగిలినా ప్రజాస్వామ్యపరంగా ఎదుర్కోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలకు కనీస నిధులు ఇవ్వలేదని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులను సక్రమంగా తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో ఎక్కువ భాగం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాల్సి ఉంటే, వాటిని అడ్డుకునే హక్కు ఏ ముఖ్యమంత్రికీ, ఎమ్మెల్యేకు లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు తమ వ్యక్తిగత ఆస్తులు అమ్మి నిధులు ఇవ్వడం లేదని, ప్రజల డబ్బుకు ధర్మకర్తలుగా మాత్రమే వ్యవహరించాలని హెచ్చరించారు. రైతులకు యూరియా సరఫరాలో అవ్యవస్థలు నెలకొన్నాయని, లైన్లు కనిపించకుండా ఉండేందుకే యాప్‌ల పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు కనీసం రెండేళ్లు పూర్తిస్థాయిలో పనిచేస్తారని, అప్పుడు గ్రామాలను మరోసారి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైతే లీగల్ సెల్‌లు, శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు.


# రూ.30 వేల కోట్లతో సమగ్ర విద్యా అభివృద్ధి లక్ష్యం



**వేద న్యూస్, న్యూఢిల్లీ ప్రతినిధి:**

విద్యారంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు కేంద్రం మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో పార్లమెంట్‌లోని కేంద్ర మంత్రి ఛాంబర్‌లో ఆమెతో సమావేశమైన సీఎం, తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికలను వివరించారు. విద్యపై పెట్టుబడి పెట్టడం మానవ వనరుల అభివృద్ధికి కీలకమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 105 శాసనసభ నియోజక వర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రాధాన్యతను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఒకే క్యాంపస్‌లో సమగ్ర విద్య అందించేలా ఈ పాఠశాలలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఒక్కో స్కూల్‌లో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉండగా, మొత్తం 105 స్కూళ్ల ద్వారా సుమారు 2.70 లక్షల మంది విద్యార్థులకు నేరుగా నాణ్యమైన విద్య లభిస్తుందని వివరించారు. ఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యా కేంద్రాలుగా పనిచేస్తాయని, దాంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం పేర్కొన్నారు. అత్యాధునిక వసతులు, ల్యాబొరేటరీలు, స్టేడియాలు, క్రీడా సదుపాయాలతో ఈ పాఠశాలలను నిర్మించేందుకు రూ.21 వేల కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా రాష్ట్రంలో విద్యా రంగ సమగ్రాభివృద్ధికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక ప్రయోజన సంస్థ ఏర్పాటు చేయనున్నామని, ఆ సంస్థ ద్వారా తీసుకునే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. విద్యపై చేసే ఖర్చును సాధారణ వ్యయంగా కాకుండా మానవ వనరులపై పెట్టుబడిగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల మోడల్‌ను ప్రశంసిస్తూ, %ప్రాజ%కు సంబంధించిన పూర్తి వివరాలు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వెంట ఎంపీలు మందాడి అనిల్ కుమార్, డాక్టర్ మల్లు రవి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఉస్మానియా వర్సిటీ డీఈఈ



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీలో ఓ ఇంజినీరింగ్ అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. తార్నాకలోని ఓయూ బిల్డింగ్ డివిజన్‌లో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ గా పనిచేస్తున్న రాకొండ శ్రీనివాసులు మంగళవారం తన కార్యాలయంలో బాధితుడి నుంచి రూ. 6 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.వర్సిటీలోని మానేరు బాలుర హాస్టల్ పునరుద్ధరణ పనులు చేసినందుకు గాను రావాల్సిన రూ. 7.37 లక్షల బిల్లు కోసం కాంట్రాక్టర్ సదరు డీఈఈని సంప్రదించాడు. దీంతో రూ.11 వేల లంచం డిమాండ్ చేసి మొదట విడతగా రూ. 6వేలు నగదు, మిగత రూ.5 వేలను ఫోన్ పే ద్వారా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రూ.6వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అవినీతి అధికారి శ్రీనివాసులును నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని అధికారులు వివరించారు.

# సింగరేణి సీఎండీగా కృష్ణ భాస్కర్

- బలరాం పదవీకాలం ముగియడంతో మార్పు
- ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ
- జెన్‌కో సీఎండీగా కొనసాగుతూనే సింగరేణి బాధ్యతలు

**వేద న్యూస్, గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం తెలంగాణ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 బ్యాచ్ ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం సింగరేణి సీఎండీగా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఈ మార్పు చోటు చేసుకుంది. ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సంస్థకు కీలక దశలో ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. కృష్ణ భాస్కర్ గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసి పరిపాలనలో మంచి గుర్తింపు పొందారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని తెలంగాణ జెన్‌కోలో చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, విద్యుత్ రంగంలో కీలక నిర్ణయాల్లో పాత్ర పోషిస్తున్నారు. జెన్‌కో సీఎండీగా కొనసాగుతూనే సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా అదనపు బాధ్యతలు చేపట్టనున్న కృష్ణ భాస్కర్, బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, సంస్థాభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నియామకం ద్వారా సింగరేణి సంస్థకు పరిపాలనా స్థిరత్వం కలుగుతుందని భావిస్తున్నారు.

వేద న్యూస్ బుధవారం డిసెంబర్ 17, 2025

# ఏఐని మంచికి వాడండి

- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ పేరుతో మోసాలు ఎక్కువయ్యాయి.
- వ్యక్తిగత సమాచార రక్షణపై అప్రమత్తంగా ఉండాలి
- సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలి
- తెలంగాణ పోలీసుల సూచనలు




**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని మంచికి వినియోగించుకోవాలని, అదే సమయంలో దాని పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు సూచించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ కొందరు నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పోలీసులు విడుదల చేసిన హెచ్చరికల ప్రకారం, ఏఐ ద్వారా దుష్ప్రచారం చేయడం, తప్పుడు వీడియోలు, ఆడియోలు తయారు చేసి ప్రజలను మభ్యపెట్టడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. విజ్ఞానం పెంచుకునేందుకు ఏఐని ఉపయోగించుకోవచ్చు గానీ, నేరాలకు పాల్పడేందుకు మాత్రం వినియోగించకూడదని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో కనిపించే సమాచారం నిజానిజాలు నిర్ధారించుకోకుండా నమ్మవద్దని తెలిపారు. వ్యక్తిగత సమాచారాన్ని ఏఐ ఆధారిత అప్లికేషన్లలో అప్లోడ్ చేయడంపై జాగ్రత్త వహించాలని పోలీసులు సూచించారు. తెలియని వెబ్‌సైట్లు, యాప్‌లకు అనుమతులు ఇవ్వడం వల్ల వ్యక్తిగత డేటా దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌ను ఉపయోగించే సమయంలో నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అంతేకాకుండా, మోసపూరిత ఏఐ కంటెంట్‌ను గుర్తించి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలంగాణ పోలీసులు కోరారు. ఏఐ సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, అదే దుర్వినియోగమైతే ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, సాంకేతికతను మంచికే ఉపయోగించాలని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- కాంగ్రెస్లో కొనసాగుతున్న చేరికల పర్వం




**వేద న్యూస్, చొప్పదండి:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుందని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ లింగాల ఆనంద్, ఉపసర్పంచ్ ఇనుకొండ రమణారెడ్డి మేడిపల్లి సత్యం సమక్షంలో మంగళవారం గంగాధరలోని ప్రజా కార్యాలయంలో భారాస నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధిని సైతం అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నిజానపురం చందు, కోలపురి శ్రీకాంత్, మండల లక్ష్మయ్య, దుంపల ఐలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్

- వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం
- యూఎస్ కాన్సుల్ జనరల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ
- వాణిజ్యం, పెట్టుబడులు, విద్యపై విస్తృత చర్చలు
- ఇండియా–యూఎస్ సంబంధాల్లో ఏపీ కీలక పాత్ర



**వేద న్యూస్, న్యూఢిల్లీ ప్రతినిధి:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, భారత్ – అమెరికా దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చలు జరిపారు. ఇరు దేశాలకు పరస్పర ప్రయోజనాలు ఉన్న పలు రంగాల్లో సహకారాన్ని విస్తరించే దిశగా ఈ భేటీ సాగినట్లు సీఎం తెలిపారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, ఆవిష్కరణలు, ప్రజల మధ్య సంబంధాలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. అమెరికా కంపెనీల పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాల గురించి సీఎం చంద్రబాబు వివరించారు. ఇరు దేశాల మధ్య విద్యా, పరిశోధన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో బలమైన వ్యాపార ఎకో సిస్టమ్, వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగం ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఉత్సాహభరితమైన తెలుగు ప్రవాస భారతీయుల సముదాయం ఇండియా%–%యూఎస్ సంబంధాల్లో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అమెరికా సంస్థలకు విశ్వసనీయమైన, భవిష్యత్‌కు సిద్ధమైన భాగస్వామిగా నిలుస్తుందని స్పష్టం చేశారు. భారత్%–%అమెరికా సంబంధాల బలోపేతంలో రాష్ట్రాల పాత్ర కూడా ఎంతో కీలకమని చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడులు, సాంకేతికత, మానవ వనరుల మార్పిడిలో ఆంధ్రప్రదేశ్ ముందుండి పనిచేస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో యూఎస్ వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలతో మరింత సన్నిహిత సహకారం కొనసాగిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం, ఎల్పీ సమావేశాలు 21కి వాయిదా

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు
- పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో తేదీ మార్పు
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల హాజరు



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు 19వ తేదీన నిర్వహించాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, బీఆర్ఎస్ ఎల్పీ సమావేశాలను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. పార్టీ శ్రేణులకు విస్తృత స్థాయి హాజరు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా రాష్ట్రస్థాయి సమావేశాల్లో పాల్గొనేందుకు వీలుగా తేదీ మార్పు చేశామని హరీష్ రావు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని, అందుకే సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆయన వివరించారు. కేసీఆర్ అధ్యక్షతన 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు పాల్గొంటారని హరీష్ రావు తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట వ్యూహాలు, సంస్థాగత బలోపేతం అంశాలపై ఈ సమావేశంలో కీలక చర్చలు జరగనున్నాయని అన్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలపై సమీక్షతో పాటు రాబోయే కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నట్లు హరీష్ రావు స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయాలి

- యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో 200 ఎకరాల భూమి సిద్ధం
- కేంద్రీయ, నవోదయ విద్యాలయాలకు కూడా స్థలం కేటాయిస్తాం
- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- పార్లమెంట్‌లో కేంద్ర విద్యాశాఖ మంత్రితో భేట



**వేద న్యూస్, న్యూఢిల్లీ ప్రతినిధి:**

హైదరాబాద్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్లమెంట్‌లోని కేంద్ర మంత్రి ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని సీఎం ప్రస్తావించారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో హైదరాబాద్ దేశంలో ముందంజలో ఉందని, అలాంటి నగరంలో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఐఐఎం లేకపోవడం అన్యాయమని సీఎం పేర్కొన్నారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని, అవసరమైన అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించేందుకు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉన్నదని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనుకూల వాతావరణం, పరిశ్రమలకు అనువైన పాలసీలు, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని పేర్కొన్నారు. ఐఐఎం ఏర్పాటుతో దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు మేనేజ్‌మెంట్ విద్యలో హైదరాబాద్ మరో కేంద్రంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అదే విధంగా తెలంగాణలో జిల్లాల సంఖ్య పెరిగిన నేపథ్యంలో నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని సీఎం కేంద్ర మంత్రిని కోరారు. పెరుగుతున్న పట్టణీకరణతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ విద్యాసంస్థలు అవసరమని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర విద్యాభివృద్ధికి కేంద్రం సానుకూలంగా స్పందించాలని సీఎం ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రపంచానికి ఆదర్శం ఏవియేషన్ ఎడ్యుసిటీ

- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చారిత్రక మైలురాయి
- సివిల్ ఏవియేషన్‌లో 25 శాతం తెలుగు వర్క్‌ఫోర్స్ లక్ష్యం
- 20 లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ ధ్యేయం
- ఏపీ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



**వేద న్యూస్, విశాఖపట్నం ప్రతినిధి:**

ఆంధ్రప్రదేశ్‌లో మరో చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని ఏపీ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్–మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలో పనిచేసే వర్క్‌ఫోర్స్‌లో 25 శాతం మంది తెలుగువారే ఉండాలన్న దూరదృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం మంత్రి లోకేశ్ సమక్షంలో కుదిరింది. భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, గత 18 నెలలుగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పరంగా ఒక ప్రత్యేకమైన మార్పు కనిపిస్తోందని, ఆ మ్యాజిక్ ఏంటని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రశ్నిస్తున్నారని అన్నారు. తమ దగ్గర అనుభవం, యువత కలయికే ఆ విజయానికి కారణమని చెప్పారు. అనుభవజ్ఞులు మార్గనిర్దేశం చేస్తుంటే, యువ నాయకులు వేగంగా ముందుకు దూసుకుపోతున్నారని పేర్కొంటూ, “మేం చరిత్ర సృష్టిస్తున్నాం” అని వ్యాఖ్యానించారు. విభజనతో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు. జీఎంఆర్ సంస్థల అధినేతను ‘ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ’గా అభివర్ణించిన మంత్రి లోకేశ్, మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, ఎన్నో అడ్డంకులను అధిగమించి ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. శంషాబాద్ విమానాశ్రయ నిర్మాణ సమయంలో ఎదురైన విమర్శలను గుర్తు చేస్తూ, దూరదృష్టి ఉన్న నాయకత్వం వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయిందని చెప్పారు. ఆ విమానాశ్రయం తెలంగాణ రాష్ట్ర జీడీపీలో గణనీయమైన వాటా అందిస్తోందని తెలిపారు. విజన్ ఉన్న నాయకులను విజన్ లేని వారు ఎప్పుడూ ఎగతాళి చేస్తారని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు మాన్సాస్ ట్రస్ట్ ఉచితంగా భూమిని అందించడం గొప్ప మనసుకు నిదర్శనమని లోకేశ్ ప్రశంసించారు. ప్రపంచ స్థాయి ఏవియేషన్ సంస్థ వస్తే భూమిని ఉచితంగా ఇస్తామని ముందుకు వచ్చిన తీరు అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం ‘ఒకే రాష్ట్రం, అభివృద్ధి వికేంద్రీకరణ’ విధానంతో ముందుకు సాగుతోందని పునరుద్ఘాటించారు. చైనా తరహా క్లస్టర్ ఆధారిత అభివృద్ధి నమూనాను ఏపీలో అమలు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా క్లస్టర్ల ద్వారా పరిశ్రమలు%–%విద్యను అనుసంధానించి రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని కేవలం 12 నెలల్లోనే అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

# టీచర్ ట్రైనింగ్, స్కిల్ కోర్సుల్లో మహిళలకు ఆన్‌లైన్ శిక్షణ

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు గల పలు కోర్సులకు తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు.మంగళవారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమోదించిన స్కిల్ డెవలప్‌మెంట్, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ కోర్సు, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సు, మాంటిస్సోరి టీచర్ ట్రైనింగ్ కోర్సు, నర్సరీ టీచర్ ట్రైనింగ్ కోర్సుల్లో యువతులు, మహిళలకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థినిలు, మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9505800050, www.nationalskillacademy.inలో సంప్రదించవచ్చని సూచించారు.

వేద న్యూస్

బుధవారం డిసెంబర్ 17, 2025

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బాపట్లలో వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ



- కోటి సంతకాల ఉద్యమానికి ప్రజల మద్దతు
- ఆరు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున పాల్గొన్న శ్రేణులు
- డీఎం పల్లి నుంచి చిల్ రోడ్డు సెంటర్ వరకు ప్రదర్శన

**వేద న్యూస్, బాపట్ల:**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా బాపట్ల జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీతో బాపట్ల పట్టణం దద్దరిల్లింది. ప్రజా ఉద్యమంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి స్పందన లభించిందని పార్టీ నేతలు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున నేతృత్వంలో ఈ ర్యాలీ నిర్వహించగా, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈ ఊరి గణేష్, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికోటి అశోక్ బాబు, అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ సారథ్యంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగారు. డీఎం పల్లి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ చిల్ రోడ్డు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. మెడికల్ విద్యను ప్రైవేటీకరించడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో జరిగిన ఈ ర్యాలీ ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# పశ్చిమ బెంగాల్ క్రీడా మంత్రి రాజీనామా

- ‘మెస్సీ’ కార్యక్రమ గందరగోళం నేపథ్యంలో నిర్ణయం
- సాల్ట్‌లేక్ స్టేడియం ఘటనపై దర్యాప్తుకు ఆదేశాలు
- నిష్పక్షపాత విచారణ కోసమే పదవి త్యాగం



**వేద న్యూస్, కోల్‌కతా ప్రతినిధి:**

కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ కార్యక్రమం సందర్భంగా జరిగిన గందరగోళ ఘటనలపై ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించడంతో పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ మంగళవారం రాజీనామా చేశారు. ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో, స్వేచ్ఛాయుతంగా మరియు న్యాయంగా దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతో తాను పదవిని వీడుతున్నట్లు ఆయన ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అందజేసినట్లు అరూప్ బిశ్వాస్ తెలిపారు. దర్యాప్తు ప్రక్రియపై ఎలాంటి సందేహాలకు తావులేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశించిన విచారణ పూర్తిగా నిష్పక్షపాతంగా సాగాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. తృణమూల్ కాంగ్రెస్‌లో కీలక నాయకుడిగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అత్యంత విశ్వసనీయ వ్యక్తుల్లో ఒకరిగా అరూప్ బిశ్వాస్‌కు గుర్తింపు ఉంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వంపై వచ్చే విమర్శలను తగ్గించుకునే దిశగా ఈ రాజీనామా కీలక నిర్ణయంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఘటనపై ప్రభుత్వం ఎలాంటి అవకాశాన్నీ వదులుకోవడం లేదన్న సంకేతంగా దీనిని చూస్తున్నారు. అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన సందర్భంగా సాల్ట్‌లేక్ స్టేడియంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మెస్సీ కేవలం 20 నిమిషాల్లోనే కార్యక్రమాన్ని ముగించి వెళ్లిపోవడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆగ్రహంతో కొందరు కుర్చీలు ధ్వంసం చేయగా, గుడ్లు విసిరి గందరగోళం సృష్టించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ, క్రీడా మంత్రి రాజీనామా చేయడం బెంగాల్ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఢిల్లీ.. ఉక్కిరిబిక్కిరి! మూడ్రోజులుగా తీవ్రమైన వాయు కాలుష్యం

**వేద న్యూస్, న్యూ ఢిల్లీ ప్రతినిధి:**


- 61 విమానాలు రద్దు.. 400కిపైగా ఆలస్యం..
- నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో పౌరులకు మాస్కులు తప్పనిసరి
- అవసరమైతేనే బయటకు.. లేకుంటే ఇంట్లోనే ఉండాలి
- సింగపూర్ హైకమిషన్ అడ్వైజరీ జారీ



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. వరుసగా మూడో రోజూ కాలుష్యం తగ్గకపోవడంతో సాధారణ ప్రజలు శ్వాసకోశ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గుండె మరియు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు ఉన్నవారిపై ఈ కాలుష్యం తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీ - నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో నివసిస్తున్న పౌరులకు సింగపూర్ హైకమిషన్ అడ్వైజరీ జారీ చేసింది. అవసరం లేని సందర్భాల్లో బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించింది. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని, ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని హితవు పలికింది. ఈ సూచనలు ముఖ్యంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో నివసిస్తున్న సింగపూర్ పౌరులు తప్పనిసరిగా పాటించాలని కోరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు విడుదల చేసిన ‘సమీర్’ యాప్ ప్రకారం.. మధ్యాహ్నం సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 437గా నమోదైంది. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ 400కు పైగా ఉండటంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. దీనితో పాటు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) నాలుగో దశను అమలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కాలుష్యం వల్ల దృశ్యమానత తగ్గడంతో విమాన రాకపోకలపైనా ప్రభావం పడింది. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో 400కిపైగా విమానాలు ఆలస్యమయ్యాయి. 61 విమానాలు రద్దుకాగా, ఐదు విమానాలను ఇతర మార్గాలకు మళ్లించారు. పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తూ, ప్రయాణానికి ముందు తాజా సమాచారం తెలుసుకోవాలని సూచిస్తున్నాయి.

# వర్షాకాల నిర్వహణలో హైడ్రా విజయం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**



ఈ ఏడాది వర్షాకాలంలో హైదరాబాద్ నగరంలో వరదలు లేకుండా సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమైందని, అందుకు హైడ్రా, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు, స్టాటిక్ టీమ్‌లు సమన్వయంతో చేసిన కృషే కారణమని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో హైడ్రాతో కలిసి పనిచేసిన మెట్ మరియు స్టాటిక్ టీమ్‌ల కాంట్రాక్టర్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ, ప్రతీ ఏడాది చేసే పనులే అయినా ఈసారి చేసిన పని ప్రత్యేకమైన సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఒకే రోజులో 10 నుంచి 20 సెంటీమీటర్ల వరకు భారీ వర్షపాతం నమోదైనప్పటికీ నగరంలో ఎక్కడా కాలనీలు, బస్తీలు నీట మునగలేదని చెప్పారు. ఎక్కడైనా నీరు నిలిచినా, అది వెంటనే తొలగిపోవడం సమన్వయపూర్వక పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక, అధికారుల పర్యవేక్షణ, సమస్య తలెత్తగానే పరిష్కారం చూపిన తీరు తమ పనిని మరింత సులభం చేసిందని తెలిపారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ సందర్భంగా మెట్ కాంట్రాక్టర్లను అభినందించారు. ఒప్పందం ప్రకారం కల్వర్టులు, క్యాచ్‌పిట్లలో పేరుకుపోయిన పూడికను తొలగించడమే కాకుండా, హైడ్రాతో కలిసి నాలాల క్లియరెన్స్ పనులు కూడా చేపట్టడం వల్ల వరద నీరు సాఫీగా ప్రవహించిందన్నారు. ఈ సమిష్టి కృషి వల్లే నగరంలో వరద పరిస్థితులు తలెత్తలేదని తెలిపారు. కాంట్రాక్టర్లు వివరించిన ప్రకారం, 30 సర్కిళ్లకు వేర్వేరు కాంట్రాక్టర్లను నియమించడం ద్వారా అనేక మందికి ఉపాధి లభించింది. ఒక్కో డివిజన్‌లో మూడు బృందాల చొప్పున మొత్తం 150 మెట్ టీమ్‌లు, 2,250 మంది పనిచేశారు. వీరికి తోడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే 1,200 మంది స్టాటిక్ టీమ్ సభ్యులు సేవలందించారు. మొదటి వర్షంతోనే సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతున్నాయో హైడ్రా గుర్తించి, తక్షణ పరిష్కార మార్గాలను సూచించిందని కాంట్రాక్టర్లు తెలిపారు

## వేశ్యావృత్తిలో ఉన్నవారిపై హింస సమాజం తల వంచే సత్యం

- అంతర్జాతీయ వేశ్యావృత్తి వ్యతిరేక దినం సందర్భంగా ఎడిటోరియల్

**వేద న్యూస్ డెస్క్:**

ప్రపంచ సమాజం మాట్లాడటానికి ఇష్టపడని ఒక కఠినమైన నిజం వేశ్యావృత్తిలో ఉన్నవారి జీవితం. బయటకు కనిపించని, వార్తల శీర్షికల్లో చోటు దక్కని హింస వారి రోజువారీ అనుభవం. శారీరక దాడులు, లైంగిక దౌర్జన్యాలు, మానసిక వేధింపులు, బెదిరింపులు, అవమానాలుఇవన్నీ వారి జీవితంలో భాగమే. సమాజం వీరిని మనుషులుగా కాకుండా ఒక మచ్చలా చూస్తూ పక్కకు నెట్టేస్తోంది. ఈ నిర్లక్ష్యమే హింసను పెంచే ప్రధాన కారణంగా మారుతోంది.

వేశ్యావృత్తిలోకి స్వచ్ఛందంగా వచ్చినవారికన్నా, బలవంత పరిస్థితుల్లో నెట్టబడ్డవారే ఎక్కువ. పేదరికం, ఉపాధి లేమి, కుటుంబ విరహం, మానవ అక్రమ రవాణా వంటి కారణాలు వేల మందిని ఈ వృత్తిలోకి నెట్టేస్తున్నాయి. అయినా సమాజం వీరిని బాధితులుగా గుర్తించడానికి నిరాకరిస్తోంది. ఒకసారి ఈ వృత్తిలో అడుగు పెట్టిన తర్వాత, వారి గతం, వారి పరిస్థితులు అన్నీ అప్రాసంగికంగా మారిపోతాయి. మిగిలేది కేవలం అవమానం మాత్రమే.

చట్టపరమైన వ్యవస్థలు కూడా వీరి పక్షాన నిలబడటంలో విఫలమవుతున్నాయి. అనేక దేశాల్లో వేశ్యావృత్తి నేరంగా పరిగణించబడటంతో, హింసకు గురైన వారు పోలీసుల వద్దకు వెళ్లడానికే భయపడుతున్నారు. ఫిర్యాదు చేస్తే రక్షణ దక్కుతుందన్న నమ్మకం కన్నా, మరింత వేధింపులు ఎదురవుతాయన్న భయం ఎక్కువగా ఉంది. పోలీస్ స్టేషన్‌లలో, న్యాయస్థానాల్లో ఎదురయ్యే అవమానాలు, ప్రశ్నలు, అనుమానాలే వారికి న్యాయవ్యవస్థపై నమ్మకం కోల్పోయేలా చేస్తున్నాయి.

వైద్య సేవలు కూడా వారికి అందుబాటులో లేకుండా పోతున్నాయి. హింసకు గురైన తర్వాత చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లినా, అక్కడ కూడా వివక్షే ఎదురవుతోంది. ఆరోగ్య హక్కు ఒక మౌలిక హక్కు అయినప్పటికీ, వేశ్యావృత్తిలో ఉన్నవారికి అది అమలులో కనిపించదు. ఈ పరిస్థితుల్లో హింసను నివేదించడం, న్యాయం పొందడం అనేది వారి దృష్టిలో అసాధ్యమైన కలగా మారుతోంది.సమాజపు ద్వంద్వ ధోరణి ఈ సమస్యను మరింత లోతుగా చేస్తోంది. ఒకవైపు నైతికత పేరుతో వేశ్యావృత్తిని ఖండిస్తూ, మరోవైపు అదే వృత్తి కొనసాగడానికి అవసరమైన డిమాండ్‌ను సమాజమే సృష్టిస్తోంది. ఈ విరుద్ధత వల్లే దోపిడీ, హింస పెరుగుతున్నాయి. వినియోగదారుల బాధ్యత గురించి మాట్లాడకుండా, బాధితుల మీదే నిందలు వేయడం అన్యాయం. ఈ ఆలోచనా విధానం మారకుండా సమస్యకు పరిష్కారం కనిపించదు.

అంతర్జాతీయ వేశ్యావృత్తి వ్యతిరేక దినం ఒక గట్టి ప్రశ్నను మన ముందుంచుతోంది. మానవ హక్కులు ఎంపిక ఆధారంగా ఉండాలా? వృత్తి ఆధారంగా ఒకరికి రక్షణ, మరొకరికి నిర్లక్ష్యం సమాజానికి ఎంత వరకు సమంజసం? హింసకు గురైన వ్యక్తి ఎవరో కాదు, హింస జరిగినదే అసలు ప్రశ్న కావాలి. ఈ మౌలిక సత్యాన్ని అంగీకరించనంత వరకు మార్పు సాధ్యం కాదు.

ప్రభుత్వాలు ఈ దినాన్ని కేవలం ప్రకటనలతో పరిమితం చేయకుండా, విధాన పరమైన మార్పులు తీసుకురావాలి. రక్షణ వ్యవస్థలు బలోపేతం చేయాలి, పోలీస్ వ్యవస్థలో సున్నితత్వాన్ని పెంచాలి, న్యాయ వ్యవస్థను భయపడాల్సిన వ్యవస్థగా కాకుండా ఆశ్రయంగా మార్చాలి. పునరావాసం కోరుకునేవారికి ప్రత్యామ్నాయ జీవన మార్గాలు కల్పించాలి. అదే సమయంలో సమాజం తన దృష్టికోణాన్ని మార్చుకోవాలి.డిసెంబర్ 17 ఒక క్యాలెండర్ తేదీ మాత్రమే కాదు. ఇది మన మానవత్వాన్ని పరీక్షించే రోజు. వేశ్యావృత్తిలో ఉన్నవారిపై హింసకు ముగింపు పలకడం అంటే, సమాజం తన అంతరాత్మను మేల్కొల్పుకున్నట్టే. ఆ మార్పు ఒక రోజు మాటలతో కాదు, ప్రతిరోజూ తీసుకునే నిర్ణయాలతో, చూపించే గౌరవంతో, అందించే న్యాయంతో రావాలి. అప్పుడే ఈ దినానికి నిజమైన అర్థం ఉంటుంది.

## ఎన్నికల విధుల్లో నలుగురు అన్నదమ్ములు




**వేద న్యూస్ కుభీర్ ప్రతినిధి:**

ఎన్నికల్లో అన్నదమ్ములు , అక్కాచెల్లెళ్లు, తండ్రి, కొడుకులు పోటీ చేయడం సాధారణ విషయం. కాన్ని అదే ఎన్నికల్లో ఒకే ఇంటికి చెందిన నలుగురు అన్నదమ్ములు ఒకే మండలంలో విధులు నిర్వహించడం అసాధారణమైన ఘట్టం. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని మూడో విడత సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎన్నికల సిబ్బందికి సామగ్రి పంపిణీ చేసే కేంద్రం వద్ద ఈ అరుదైన ఘట్టం చోటుచేసుకుంది.జిల్లా కేంద్రానికి చెందిన రాజులదేవి చంద్రమోహన్, లక్ష్మి దంపతుల కుమారులైన రమేష్ బాబు, సురేష్ బాబు, విజయ్ కుమార్, నరేష్ బాబు నలుగురు పేదరికంలో మగ్గుతు కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయులు గా కొలువులు సాధించారు. నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తున్నారు. ఒకే చోట నలుగురు అన్నదమ్ములు ప్రభుత్వ విధుల్లో కలుసుకోవడం చాలా అరుదు.

మంగళవారం కుభీర్‌లో ఎన్నికల విధులకు సంబంధించి సామగ్రి పంపిణీ కేంద్రంలో ఈ నలుగురు అన్నదమ్ములు ఒక్కచోట చేరడంతో మండల ప్రత్యేక అధికారి శంకర్‌తో పాటు ఎంపీడీవో సాగర్ రెడ్డి, ఎన్నికల అధికారులు జిలకరి రాజేశ్వర్, తహసీల్దార్ శివరాజ్, ఆయా శాఖల అధికారులు అన్నదమ్ములను వేదికపైకి పిలిచి అభినందించారు.

ఈ సందర్భంగా జిలకరి రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ఘట్టం అపురూపమైనదని అందులోనూ ఎన్నికల ప్రక్రియలో నలుగురు అన్నదమ్ములు ఒకే చోట చేరి భాగస్వాములు అవ్వడం అరుదైన సందర్భంగా అభివర్ణించారు. ఎన్నికల విధులకు హాజరైన సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు చప్పట్లతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏవో సారిక రెడ్డి, ఎస్సై కృష్ణారెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073